# బ్రహ్మోపనిషత్తు

– డా. పీసపాటి వేంకటనాగ నరసింహ మారుతి

**ఉపోద్ఘాతము :**

ప్రణవార్థమును తెలియజేయు ఉపనిషత్తులలో బ్రహ్మోపనిషత్తు ప్రధానమైనది. ఈ ఉపనిషత్తులో పరమపురుషుడు 1. నాభి 2. హృదయము 3. కంఠము మరియు 4. మూర్ధస్థానములు అను నాలుగు స్థానములలో విరాజమానుడగుచున్నట్లు తెలియుచున్నది. ఇందు నాలుగవ స్థానము బ్రహ్మస్థానముగా కొనియాడబడుచున్నది. ఇట్టి పరబ్రహ్మమునే ఈ ఉపనిషత్తు పరమపురుషునిగా, పరమాత్మ పరతత్త్వముగా, ఆత్మస్వరూపముగా కీర్తించుచున్నది. పరమాత్మ పై నాలుగు స్థానములలో జాగ్రత్, స్వప్న, సుషుప్తి, తురీయరూపునిగా యోగులకు స్వానుభవమై వెలుగొందుచున్నాడు. జాగ్రదవస్థయందు సృష్టికర్తయగు చతుర్ముఖబ్రహ్మగాను, స్వప్నావస్థయందు స్థితికారుడగు విష్ణుమూర్తిగాను, సుషుప్తియందు లయకారుడగు రుద్రుడుగాను, తురీయమునందు పరమునందు ప్రకాశించే పరబ్రహ్మముగాను (అక్షర పరబ్రహ్మముగా) భాసిల్లుచున్నాడు.

అటువంటి పరబ్రహ్మమే అన్నింటికి ఆదియై ఆదిత్యునిగా (ఆద్యేయవత్ స్థితః, ఉదితః తత్ ఆదిత్యః) కీర్తింపబడుచున్నాడు. అట్టి ఆదిత్యుడే విష్ణువుగా, ఈశ్వరునిగా ఉపాసించబడుచున్నాడు. ఆయనే సమస్తదేహములలో ప్రదర్శింపబడుచున్నాడు. దేహత్వము అనే పురుషకారమును ప్రదర్శించే చైతన్యస్వరూపుడైనట్టి ఆదిత్యుడు **అమనస్కుడు** అనగా మనోరహితునిగా భాసిస్తున్నాడు. ఆలోచనలకు ముందు, ఆలోచనలకు ఆవల, ఆలోచనలు లేనప్పుడుకూడా ఉండే చైతన్య స్వరూపడే పరబ్రహ్మ. అట్టి పరబ్రహ్మకు కర్మేంద్రియములుగాని, జ్ఞానేంద్రియములుగాని లేవు. అవన్నీ ఆయన సంకల్పశక్తులే. ఆయనే జ్యోతిస్వరూపునిగా బ్రహ్మజ్ఞులకు విదితమవుచున్నాడు.

ఎక్కడ లోకాలన్నీ అలోకములుగాను, వేదములు అవేదములుగాను, దేవతలు అదేవతలుగాను, తల్లి-తండ్రి-కోడలు మొదలు బంధుగణము అబంధుగణముగాను, సర్వసంబంధములు లేనట్టి తత్త్వముగా తెలుసుకొనుచున్నవానిని మరియు తెలుసుకొనబడుచున్నదానిని తెలుసుకొనే **ప్రజ్ఞాచైతన్యమే** పరబ్రహ్మ. సమస్త దేవతాలోకముల నివాసస్థానము ఆ పరమాత్మ హృదయమే. దేవతలు, ప్రాణశక్తి, పంచప్రాణములు, జ్యోతిర్మండలము, ఇంద్రియ-ప్రాణ-తేజస్సులు, జాగ్రత్-స్వప్న-సుషుప్తులు (త్రివృత్) పరమాత్మ హృదయమునందే ఉన్నవని తత్త్వవిదులు బోధించుచున్నారు. ఆ హృదయము చైతన్యపురుషుని యందు ప్రతిష్ఠితమైయున్నది.

ఆదిపురషుడు అలంకారంగా ధరించే జాగ్రత్-స్వప్న-సుషుప్తులనే త్రిసూత్రములతో కూడిన పరమపవిత్రమగు యజ్ఞోపవీతమే ఈ త్రిలోకాలు. సర్వలోక సంబధమైన సంఘటనలు, జన్మ-మృత్యువులు మొదలైనవన్నీ యజ్ఞోపవీతముయొక్క త్రిసూత్రాంతర్గతమే. **'ఆత్మాఽహ'** అను భావనను ఆశయముగాగల విబుధుడు ఉత్తమబుద్ధి కలవాడు. ఆత్మతత్త్వమును గురించి అవగాహనను వృద్ధిపరచుకొని క్రమక్రమముగా కేశ-శిఖను, దారముతో చేసి ధరించిన త్రిసూత్ర యజ్ఞోపవీతమును మానసికంగా త్యజించి పరబ్రహ్మము అనే బుద్ధితో కూడిన త్రిసూత్రధారణకు ఉపక్రమించుచున్నాడు. **"సూచనాత్ సూత్రమ్"** సూత్రము అనగా సూచన అని భావన. భౌతిక త్రిసూత్ర యజ్ఞోపవీతము అక్షరపరబ్రహ్మమునకు సూచన అని అంతరార్థము. జాగ్రత్-స్వప్న-సుషుప్తులను లీలావినోదముగా ధారణచేయు వాస్తవరూపము బ్రహ్మము. ఈ పరమార్థమును గ్రహించువాడు పరమపదస్థానమును చేరుకొనుచున్నాడు. ఆ పరమపదభావనయే సూత్రము అని సూత్రధారులు తెలుసుకొందురు. ఎవడు యజ్ఞసూత్రముయొక్క సూచన అగు పరమార్థమును మననం చేస్తూ ఆత్మజ్ఞుడగునో అతడే **విప్రుడు**. అంతియే కాని ప్రత్తితో చేసిన త్రిసూత్రమును

ధరించి, ఆ త్రిసూత్రపరమార్థమును అనగా వేదార్థమును ఎవడు గ్రహించడో వాడు విప్రుడు కానేరడు. బ్రహ్మము యొక్క మననముచే పురుషుడు క్రమముగా యోగిగా, యోగవేత్తగా, అటుపిమ్మట తత్త్వవేత్తగా మారి చివరకు తత్త్వదర్శిగా **బ్రహ్మమునే సూత్రముగా ధరించుచున్నాను** అను భావనతో ధారణ చేయుచున్నాడు. ఉత్తమమైన యోగి బాహ్యమున ధరించిన సూత్రమును మానసికంగా త్యజించి బ్రహ్మతత్త్వసూత్రధారణ చేయుచున్నాడు. అచేతనమగు దారపుసూత్రమును మనస్సుతో త్యజించి సచేతనమగు బ్రహ్మభావము అనే సూత్రమును మనో-బుద్ధి-చిత్తములతో ధరించును. అటువంటి యోగికి అశుచి అనునది ఉండదు. అంతరంగములో సర్వము బ్రహ్మమే అను భావన రూపుదిద్దుకొనును. అట్టి బ్రహ్మసూత్రమును తెలుసుకొనువారే సూత్రవిదులు. వారే నిజమైన యజ్ఞోపవీతధారులు. అంతా బ్రహ్మమే, నేనూ బ్రహ్మమునే **(అహంబ్రహ్మాస్మి)** అనునదే జ్ఞానశిఖ. **బ్రహ్మసత్యమ్ జగన్మిథ్యా** అనునదే అతని నిష్ఠ. అందువలన బ్రహ్మజ్ఞానమే అసలైన యజ్ఞోపవీతము. అగ్నివలె సర్వము భస్మము చేసి సర్వప్రాపంచిక విషయాలను జ్ఞానాగ్నిచే భస్మము చేయునదియే జ్ఞానశిఖ. అదియే త్రివిభూతి రేఖలు. విద్వాంసులు ఆత్మయొక్క జ్ఞనాగ్నినే శిఖగా భావిస్తారు గాని, కేశధారణను వాస్తవ శిఖగా భావించరు. ఎవరియొక్క క్రియలన్నీ జ్ఞానమయమై, తత్త్వదర్శన సమన్వితమై ఉంటాయో వారి ధారణయే ఉపవీతము. అనగా బ్రహ్మముతో తన్మయమే ఉపవీతము. సర్వము పరబ్రహ్మముగా నేను దర్శించుచుండెదనుగాక అను మననమును, మహదాశయమును సర్వకాల సర్వావస్థలయందు ఆశ్రయించుటయే త్రిసూత్రధారణ.

**"ఏకో దేవః సర్వభూతేషు గూఢః**
**సర్వవ్యాపీ సర్వ భూతాంతరాత్మా"**

పరబ్రహ్మ సర్వదా, సదా ఏకస్వరూపుడే. ఆయన సర్వజీవులకు అంతరాత్మయై వెలుగొందుచున్నాడు. తెలివి, ఉత్తమబుద్ధి కలవాడు ఆ పరమపురుషుని తన హృదయమందే దర్శించును. ఆయన తన మాయ ద్వారా నువ్వులలో నూనెలాగా, నవనీతం(పాలలో) ఉన్న నెయ్యి వలే, అనంత తరంగాలలో జలమువలే, కొయ్యలోని అగ్నివలే, అంతర్బహిః స్వరూపుడై, అద్వితీయుడై భాసిల్లుతున్నాడు. జీవుని పరమానంద స్వరూపమే ఆ పరబ్రహ్మము అని బ్రహ్మోపనిషత్తు తెలియజేయుచున్నది.

స్వస్తి

# బ్రహ్మోపనిషత్

**శ్లో.** బ్రహ్మకైవల్యజాబాలః శ్వేతాశ్వో హంస ఆరుణిః ।
గర్భో నారాయణో హంసో బిందునాదశిరః శిఖా ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ బ్రహ్మోపనిషత్ ప్రారంభః**

ఓం శౌనకో హ వై మహాశాలోఽఙ్గిరసం భగవంతం పిప్పలాదమపృచ్ఛత్. దివ్యే బ్రహ్మపురే సంప్రతిష్ఠితా భవంతి కథం సృజంతి కస్యైష మహిమా బభూవ యో హ్యేష మహిమా బభూవ క ఏషః. తస్మై స హోవాచ బ్రహ్మవిద్యాం వరిష్ఠామ్. ప్రాణో హ్యేష ఆత్మా. ఆత్మనో మహిమా బభూవ. దేవానామాయుః, స దేవానాం నిధనమనిధనం దివ్యే బ్రహ్మపురే విరజం నిష్కలం శుభ్రమక్షరం యద్బ్రహ్మ విభాతి స నియచ్ఛతి, మధుకరరాజానం మాక్షికవత్. యథా మాక్షీకైకేన తంతునా జాలం విక్షిపతి తేనాపకర్షతి తథైవైష ప్రాణో యదా యాతి సంసృష్టమాకృష్య. ప్రాణదేవతాస్తాః సర్వానాద్యః. సుష్వపే శ్యేనాకాశవద్యథా ఖం శ్యేనమాశ్రిత్య యాతి స్వమాలయ మేవం సుషుప్తో బ్రూతే యథైవైష దేవదత్తో యష్ట్యాఽపి తాడ్యమానో న యత్యేవమిష్టాపూర్తైః శుభాశుభైర్న లిప్యతే. యథా కుమారో నిష్కామ ఆనందముపయాతి తథైవైష దేవదత్తః స్వప్న ఆనందమభియాతి. వేద ఏవ పరం జ్యోతిః జ్యోతిష్కామో జ్యోతిరానందయతే. భూయస్తేనైవ స్వప్నాయ గచ్ఛతి జలౌకావత్. యథా జలౌకాఽగ్రమగ్రం నయత్యాత్మానం నయతి పరం సంధయ. యత్పరం నాపరం త్యజతి స జాగ్రదభిధీయతే. యథైవైష కపాలాష్టకం సన్నయతి. తమేవ స్తన ఇవ లంబతే

వేదదేవయోనిః. యత్ర జాగ్రతి శుభాశుభం నిరుక్తమస్య దేవస్య స సంప్రసారోఽన్తర్యామీ ఖగః కర్కటకః పుష్కరః పురుషః ప్రాణో హింసా పరాపరం బ్రహ్మ ఆత్మా దేవతా వేదయతి. య ఏవం వేద స పరం బ్రహ్మ ధామ క్షేత్రజ్ఞముపైతి ॥ ॥ 1 ॥

అథాస్య పురుషస్య చత్వారి స్థానాని భవంతి. నాభిర్హృదయం కంఠం మూర్ధేతి. తత్ర చతుష్పాదం బ్రహ్మ విభాతి. జాగరితం స్వప్నం సుషుప్తం తురీయమితి. జాగరితే బ్రహ్మా, స్వప్నే విష్ణుః, సుషుప్తౌ రుద్రస్తురీయం పరమాక్షరమ్.

ఆదిత్యశ్చ విష్ణుశ్చేశ్వరశ్చ స పురుషః స ప్రాణః స జీవః సోఽగ్నిః సేశ్వరశ్చ జాగ్రత్తేషం మధ్యే యత్పరం బ్రహ్మ విభాతి. స్వయమమనస్కమశ్రోత్రమపాణిపాదం జ్యోతిర్వర్జితం న తత్ర లోకా న లోకా వేదా న వేదా దేవా న దేవా యజ్ఞా న యజ్ఞా మాతా న మాతా పితా న పితా స్నుషా న స్నుషా చాండాలో న చాండాలః పౌల్కసో న పౌల్కసః శ్రమణో న శ్రమణః పశవో న పశవస్తాపసో న తాపస ఇత్యేకమేవ పరం బ్రహ్మవిభాతి. హృద్యాకాశే తద్విజ్ఞానమాకాశం తత్సుషిరమాకాశం తద్వేద్యం హృద్యాకాశం యస్మిన్నిదం సంచరతి విచరతి యస్మిన్నిదం సర్వమోతం ప్రోతం. సంవిభోః ప్రజా జ్ఞాయేరన్. న తత్ర దేవా ఋషయః పితర ఈశతే ప్రతిబుద్ధః సర్వవిదితి ॥ ॥ 2 ॥

హృదిస్థా దేవతాః సర్వా హృది ప్రాణాః ప్రతిష్ఠితాః ।
హృది ప్రాణశ్చ జ్యోతిశ్చ త్రివృత్సూత్రం చ యన్మహత్ ॥

హృది చైతన్యే తిష్ఠతి యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్ ।
ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః ॥

సశిఖం వపనం కృత్వా బహిఃసూత్రం త్యజేద్బుధః ।
యదక్షరం పరం బ్రహ్మ తత్సూత్రమితి ధారయేత్ ॥

సూచనాత్సూత్రమిత్యాహుః సూత్రం నామ పరం పదం ।
తత్సూత్రం విదితం యేన స విప్రో వేదపారగః ॥

తేన సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ।
తత్సూత్రం ధారయేద్యోగీ యోగవిత్తత్త్వదర్శివాన్ ॥

బహిఃసూత్రం త్యజేద్విద్వాన్యోగముత్తమమాస్థితః ।
బ్రహ్మభావమయం సూత్రం ధారయేద్యః స చేతనః ॥

ధారణాత్తస్య సూత్రస్య నోచ్ఛిష్టో నాశుచిర్భవేత్ ।
సూత్రమంతర్గతం యేషాం జ్ఞానయజ్ఞోపవీతినామ్ ॥

తే వై సూత్రవిదో లోకే తే చ యజ్ఞోపవీతినః ।
జ్ఞానశిఖినో జ్ఞాననిష్ఠా జ్ఞానయజ్ఞోపవీతినః ॥

జ్ఞానమేవ పరం తేషాం పవిత్రం జ్ఞానముచ్యతే ।
అగ్నేరివ శిఖా నాన్యా యస్య జ్ఞానమయీ శిఖా ॥
స శిఖీత్యుచ్యతే విద్వానితరే కేశధారిణః ॥ ॥ 3 ॥

కర్మణ్యధికృతా యే తు వైదికే బ్రాహ్మణాదయః ।
తైః సంధార్యమిదం సూత్రం క్రియాంగం తద్ధి వై స్మృతమ్ ॥

శిఖా జ్ఞానమయీ యస్య ఉపవీతం చ తన్మయం ।
బ్రాహ్మణ్యం సకలం తస్య ఇతి బ్రహ్మవిదో విదుః ॥

ఇదం యజ్ఞోపవీతం తు పవిత్రం యత్పరాయణం ।
స విద్వాన్యజ్ఞోపవీతీ స్యాత్స యజ్ఞః స చ యజ్ఞవిత్ ॥

ఏకో దేవః సర్వభూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా ।
కర్మాధ్యక్షః సర్వభూతాధివాసః సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ ॥

ఏకో మనీషీ నిష్క్రియాణాం బహూనామేకం రూపం బహుధా యః కరోతి ।
తమాత్మస్థం యేఽనుపశ్యంతి ధీరాస్తేషం శాంతిః శాశ్వతీ నేతరేషాం ॥

ఆత్మానమరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిం ।
ధ్యాననిర్మథనాభ్యాసాదేవం పశ్యేన్నిగూఢవత్ ॥

తిలేషు తైలం దధనీవ సర్పిరాపః స్రోతఃస్వరణీషు చాగ్నిః ॥
ఏవమాత్మాఽఽత్మని గృహ్యతేఽసౌ సత్యేనైనం తపసా యోఽనుపశ్యతి ॥

ఊర్ణనాభిర్యథా తంతూన్సృజతే సంహరత్యపి ।
జాగ్రత్స్వప్నే తథా జీవో గచ్ఛత్యాగచ్ఛతే పునః ॥

పద్మకోశప్రతీకాశం సుషిరం చాప్యధోముఖం ।
హృదయం తద్విజానీయాద్విశ్వస్యాఽఽయతనం మహత్ ॥

నేత్రస్థం జాగ్రతం విద్యాత్కంఠే స్వప్నం వినిర్దిశేత్ ।
సుషుప్తం హృదయస్థం తు తురీయం మూర్ధ్ని సంస్థితమ్ ॥

యదాత్మా ప్రజ్ఞయాఽఽత్మానం సంధత్తే పరమాత్మని ।
తేన సంధ్యా ధ్యానమేవ తస్మాత్సంధ్యాభివందనమ్ ॥

నిరోదకా ధ్యానసంధ్యా వాక్కాయక్లేశవర్జితా ।
సంధినీ సర్వభూతానాం సా సంధ్యా హ్యేకదండినామ్ ॥

యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ ।
ఆనందమేతజ్జీవస్య యం జ్ఞాత్వా ముచ్యతే బుధః ॥

సర్వవ్యాపినమాత్మానం క్షీరే సర్పిరివార్పితమ్ ।
ఆత్మవిద్యాతపోమూలం తద్బ్రహ్మోపనిషత్పరమ్ ।
సర్వాత్మైకత్వరూపేణ తద్బ్రహ్మోపనిషత్పరమితి ॥ ॥ 4 ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇత్యథర్వవేదే బ్రహ్మోపనిషత్సమాప్తః**